కర్నూలు | నంద్యాల
వార్త
16 ఏప్రిల్ , 2025 బుధవారం పేజీలు 4

# మౌలిక సదుపాయాలు కల్పించండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రధానమంత్రి జన్మన్ క్రింద గిరిజనులు నివసించే ప్రాంతాల్లో గుర్తించిన మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహాఅభియాన్, డా.జుగా పథకాలు గుర్తించిన 11 అంశాల్లో పురోగతిపై కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఓ ఐటిడిఏ వెంకటప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 14మండలాల్లో 48 గిరిజన నివాసిత ప్రాంతాల్లో 11అంశాల్లో చేపట్టాల్సిన పనులపై ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులను ఆదేశించారు. గూడెంలలో 527 గృహాలు మంజూరు కాగా కేవలం 92మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరగా పూర్తిచేయాలని పిడిని ఆదేశించారు. ఇంటిస్థలాలు కేటాయించిన వారికి తప్పనిసరిగా పొసెషన్ సర్టిఫికెట్ మంజూరుచేయాలని, సర్టిఫికెట్ ఉంటేనే రాష్ట్రప్రభుత్వం అందజేసే ఆర్థికసాయం అందుతుందన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండేలా చూడాలన్నారు. రోడ్లులేని గ్రామాలకు ఉపాధిహామీపథకం ద్వారా అనుమతులు తీసుకోవాలన్నారు. తాగునీరు ఇబ్బందిలేకుండ చేపట్టాల్సిన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. సున్నిపెంట గ్రామంలో త్రాగునీటి అవసరాల కోసం ప్రభుత్వానికి రూ.2,813కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. సమగ్రశిక్షద్వారా వెలుగోడులో వందపడకలు,



కొట్టాలచెరువులో 50పడకల కస్తూరిబా పాఠశాలల వసతిగృహాలకు భూమి పూజ చేశామని, వచ్చే విద్యాసంవత్సరం నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీకేంద్రాల్లో పోషన్ వాటికలు ఏర్పాటుచేసి వాటిలో మెడిషినల్ ప్లాంట్స్ ఏర్పాటుచేయాలన్నారు. చెంచుల్లోనైపుణ్యాన్ని అభివృద్ది చేయడానికి స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుచేయాలని కలెక్టరు నైపుణ్యఅభివృద్ది అధికారిని ఆదేశించారు.

## ఏవియేషన్ హాబ్‌గా ఎపిని తీర్చిదిద్దుతాం

**– భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పెట్టుబడిదారులు**

**– రాష్ట్రమంత్రి బిసి.జనార్దనరెడ్డి**

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిది**

ఎపిని ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు గతంలో వెనుకంజవేసిన పారిశ్రామికవేత్తలు నేడు ఎపికి తరలివస్తున్నారని మంత్రి సంతోషం వ్యక్తంచేశారు. అందులో భాగంగా మంగళవారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలు , పెట్టుబడిదారులు మంత్రి బిసిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారి శ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు ప్రభుత్వ సహకారం ఇస్తామని భరోసా ఇచ్చామన్నారు. ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు రావాలని మంత్రి కోరారు. మంగళవారం వచ్చిన పెట్టుబడిదారులకు సంబంధించి మాగ్నంవింగ్ సిఇఓ అభిరామ్‌చావా ఈవిటోల్స్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు రూ.1500కోట్లతో తొలిదశలో రూ350కోట్లపెట్టుబడితో సిద్దమని తెలియజేశారన్నారు. అరిస్టాటిల్ ఏవియేషన్ అకాడమి డైరెక్టర్ కెప్టెన్ శిరీస్ ఎయిర్‌క్రాఫ్ట్ సిమ్యూలేటింగ్ ట్రైనింగ్ యూనిట్ రంగానికి రూ.600కోట్లు పెట్టుబడులకు సిద్దమన్నారు. ఈప్లెయిన్ కంపెనీ డైరెక్టర్ దివ్య ఈవిటోల్స్ అండ్ ఎయిర్‌టాక్సీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తం రూ.1200కోట్లు కాగా తొలిదశలో రూ.270కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. భారత్ ఏవియేషన్ డైరెక్టర్ జోసఫ్ పొన్నుస్వామి దాస్ ఏవియేషన్ సెక్టారులో మెయింటెన్సు, రిపేర్స్, ఓవర్‌హాల్‌స(ఎంఆర్ఓ) సెంటరు స్థాపనకు ముందుకు వచ్చారని బిసి.జనార్దనరెడ్డి తెలియజేశారు.



# సంప్రదాయబద్దంగా భ్రమరాంబాదేవికి ..కుంభోత్సవం..!

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్15, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం శ్రీశైలం మహపుణ్య క్షేత్రంలో శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి సంప్రదాయబద్దంగా వార్షిక కుంబోత్సవం నిర్వహించడం జరిగిందని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు తెలిపారు.ప్రతి సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత అమ్మవారికి సాత్వికబలిని సమర్పించేందుకు ఈ విశేష ఉత్సవం నిర్వహించడం స ంప్రదాయం అన్నారు.ఈ ఉత్సవంలో గుమ్మడికాయలు, కోబ్బరి కాయలు, నిమ్మకాయలు,అన్నపురాశి మొద లైనవి అమ్మవారికి సాత్వికబలిగా సమర్పి చడం సంప్రదాయం అని తెలిపారు.ఈ ఉదయం జరిగిన కార్యక్రమంలో కార్య నిర్వహణాదికారి డి.యం.శ్రీనివాసరావు, డిఈఓ ఆర్.రమణమ్మ,ఏఈఓ హరిదాసు, పర్యవేక్షకులు అయ్యన్న, అర్చకులు, వేద పండింతులు సంబందిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో దాదాపు ఐదువేలకు పైగా గుమ్మడికాయలు,ఐదువేలకు పైగా కొబ్బరికాయలు,సుమారు 60వేలకు పైగా నిమ్మకాయలు మరియు వండిన అన్నం (కుంభం) అమ్మవారికి సాత్వికబలిగా సమర్పించడం జరిగిందన్నారు.ఈ ఉత్సవంలో అదిక పరిమాణంలో పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పించారు.ఈ పసుపు,కుంకుమల సమర్పణకే శాంతి ప్రక్రియ అని పేరు.అదే విదంగా స్థానిక వ్యాపార సంఘం వారు అమ్మవారికి సాత్వీక బలిగా సమర్పించడం జరిగిందిన్నారు.కాగా



కుంభోత్సవం పురస్కరించుకోని ఈ రోజు ఉదయం ప్రాత:కాలపూజల అనంతరం శ్రీఅమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణపూజ, త్రిశతి, ఖడ్గమాల, అష్టోత్తర శతనామ కుంకుమపూజలను జపపారాయణ లను నిర్వహించినట్లు చెప్పారు.కాగా ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్ని అమ్మవారికి ఏకాంతంగా జరిపించబడినట్లు తెలిపారు.తరువాత అమ్మవారి ఆలయంలో రజకుని చేత ప్రత్యేక ముగ్గు వేయించబడి శ్రీ చక్రం వద్ద విశేషపూజలను చేయబడినట్లు పేర్కన్నారు. దినికే రజకరంగవల్లి అనిపేరు. తరువాత సాత్వికబలికి సిద్దం చేయబడిన కొబ్బరికాయలు, గుమ్మడికాయలకు పూజా దికాలు జరిపించబడ్డాయి.అనంతరం అమ్మ వారికి కొబ్బరికాయలు, గుమ్మడి కాయలు సమర్పించబడ్డాయి.ఈ మొదటి విడత సాత్వికబలి సమర్పణకు తరువాత హరిహర రాయగోపుర ద్వారం వద్ద గల మహిషాసురు మర్ధిని అమ్మవారికి (కోటమ్మవారికి) ప్రత్యేక పూజాదికాలను జరిపించి సాత్వికబలిగా కొబ్బరికాయలు, గుమ్మడికాయలు సమర్పింబడ్డాయన్నారు. తరువాత ఈ ఉత్సవాలలో బాగంగానే సాయంకాలం శ్రీ మల్లికారుజనస్వామివారికి ప్రధోషకాలపూజల అనంతరం అన్నాభిషేకం జరిపించబడింద న్నారు. అదే విధంగా స్వామివార్ల పూజల అనంతరం అమ్మవారి ఆలయానికి ఎదురుగా సింహ మండపం వద్ద వండిన అన్నకుంభరాశిగా వేయబడిందన్నారు.తరువాత సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహరతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధాఘట్టం ప్రారంభమయిందని చెప్పారు.తరువాత రెండో విడత సాత్వికబలిని సమర్పించడం జరిగిందన్నారు.చివరగా అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసి పిండివంటలతో మహనివేదన చేయబడిందని తెలిపారు.కాగా ఈ ఉత్సవంలో భాగంగానే గ్రామదేవత అంకాళమ్మకు కూడా ఈ ఉదయం ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయన్నారు.







## టీజీవి కళాక్షేత్రంలో వీరేశలింగం పంతులు జయంతి సభ

**కర్నూలుఏప్రిల్ 15, ప్రభాతవార్తః**

పౌరాణిక నాటకానికి ఆధ్యుడు కందుకూరి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌పౌరాణిక నాటకానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు అని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, అరుణ భారతి కళా సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి స్థానిక టీజీవి కళాక్షేత్రంలో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సభ జరిగింది. అంతకుముందు కందుకూరి చిత్రప టానికి బీసీ రాజారెడ్డి, ఆకుల లక్ష్మణ్, డాక్టర్ శంకర్ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి పుష్ప మాలను సమర్పించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 20వ తేదీ నుంచి వారం రోజుల పాటు టీజీవి కళాక్షేత్రంలో మాట, పాట, పద్యం, ఆట పంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. అరుణ భారతీ సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి మాట్లా డుతూ చల్లా నవీన్ కుమార్ హరిశ్చంద్ర పాత్రను చక్కగా పోషించారు అన్నారు. అనంతరం సంగీత గురువులు వెంకటేశ్వర్లు, ఎం రాజశేఖర్ రాజు, లక్ష్మన్న, కేశవులు, ధనుంజయ పి రామలింగ య్య, ఎం రామకృష్ణారెడ్డి, జే మహేశ్వరయ్య, బందే గౌడ బలరాం నాయుడుతో పాటు కళాకారులు చల్ల నరసింహనాయుడు,కేపీ నాగప్ప ను సత్కరించారు. పత్తి ఓబులయ్య స్వాగతం పలుకుతూ మొదటిసారి ఇద్దరూ నూతనటులను వేదికకు పరిచయం చేసే ఘనత టీజీవి కళాక్షేత్రాన్ని దక్కిందన్నారు. అదేవిధంగా మొత్తం ఐదు కందుకూరి అవార్డులు టీజీవి కళాక్షేత్రం సభ్యులకు రావడం సంతోషమన్నారు. అంతకు ముందు చల్లా నవీన్ కుమార్ ఎంఆర్ రాధిక సత్య హరిచంద్ర కాటిసీను, అదేవిధంగా కెవి రమణ జీవీ శ్రీనివాసరెడ్డి, కే బాల వెంకటేశ్వర్లు, శ్రీకృష్ణ రాయబారం లోని ఒక సన్నివేశాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఆంజనేయులు, తదితర సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం చేసిన.. నిందితులు అరెస్టు

**కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః** కల్లూరు మండలం డిమార్టు వెనకాల టిడిపి అఫీసులో ఉన్న శేఖర్‌గౌడ్ అనే వ్యక్తిని నలుగు వ్యక్తులు కత్తులతో దాడిచేసి చంపడానికి ప్రయత్నించారని కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ఫోర్ట్ టౌన్ సిఐ మధుసూధన్ గౌడ్, ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. పూర్తివివరాల్లోకి వెళ్లితే 13-05-2025 5వ తేది సాయంత్రం భూపాని ప్రభాకర్ నాయుడు, కాశీ అండ్ కాశీబాబు, రహతుల్లా, పటాన్ సలాం ఖాన్ ముద్దాయిలు శేఖర్ గౌడ్ అనే వ్యక్తిమీద దాడిచేసినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు ఫైల్ చేసి ముద్దాయిలను వెతకడం ప్రారంభించామని మంగళవారం ఆర్టీసి బస్టాండ్ సమీపంలో నలుగురిని గుర్తించి అరెస్టుచేసి వారి వద్ద నుంచి కత్తులను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను కోర్టు హాజరుపరచడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి అసాంఘీక కార్యక్రమాలకు తలపెడితే ఉపేక్షించేది లేదని కఠిన



శిక్షలు ఉంటాయని, పోలీసుల నిఘా ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫోర్తు టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ పార్టీలో పదవులు..
# సభ్యత్వాలు మరో పార్టీలో...!?

- శ్రీశైలం నియోజకవర్గంలో వెన్నుపోటు రాజకీయాలు ప్రారంభం
- మున్సిపల్ వైస్‌చైర్మన్ సభ్యత్వ కార్డు సోషల్‌మీడియాలో.. వైరల్
- త్వరలో జరగబోయో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దమవుతున్నారా
- ఏ నాయకుడు ఏ పార్టీలో ఉన్నారంటూ గందరగోళంలో ప్రజలు



**మరో ఆరు నెలలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం కావాలని ఒక వైపు రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్న నేపధ్యంలో మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో అన్ని పార్టీల నేతలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం మవుతున్న నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గంలో వెన్నుపోటు రాజకీయాలు నేటికి ఆగడం లేదు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్ని విదాలుగా అభివృద్ది కార్యక్రమాలు చేపడుతూ ప్రజా సమస్యల పరిష్కారం అన్ని మండలలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ఆయా మండలలో ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తున్న నేపధ్యంలో ఆ పార్టీలో పదవులు అనుభవిస్తూ... మరో పార్టీలో సభ్యత్వ కార్డులు నమోదు చేసుకున్న విషయాలు సోషల్ మీడియాలో జోరుగా వైరల్‌గా కొనసాగుతున్నాయి.**

**ఆత్మకూరు,ఏప్రిల్15, ప్రభాతవార్త:**

గత నాలుగు రోజుల క్రితం ఆ పార్టీ ప్రజాప్రతినిధి సమక్షంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లి ఓ సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గంలో ముఖ్య నాయకులను మాజీ ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా కలవడం జరిగింది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా శ్రీశైలం నియోజక వర్గంలో వెన్నుపోటు రాజకీయాలు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని చెప్పవచ్చు. మరి కొందరు నాయకులు పదవి కాలం ముగసకముందే తమ పార్టీల సభ్యత్వాలను నమోదు చేసుకోవడం హాట్‌టాపిక్‌గా మారింది. మరి కొందరు సీనియర్, జూనియర్ నాయకులు రాజకీయాలు ఉత్సహాంగా చేయాల్సిన నేపధ్యంలో శ్రీశైలం నియోజక వర్గంలో వెన్నుపోటు రాజకీయాలు రోజు రోజుకు అధికమవుతున్నాయి. ఆ పార్టీలో పదవికాలం ముగిసిన తర్వాత మరో పార్టీలో చేరుతారా లేక అదే పార్టీలో ఉంటారా లేని విషయాని వేచి చూడాల్సిన పరిస్థితి శ్రీశైలం నియోజకవర్గంలో నెలకొంది. ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ది వైపు అడుగులు వేస్తున్న ప్రజాప్రతినిధి ఉంటే మరో వైపు నియోజకవర్గంలో మరో ప్రజాప్రతినిధి తమ క్యాడర్ కాపాడుకునే విదంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. గతంలో క్యాడర్ కోల్పోయిన ఆప్రజాప్రతినిది మళ్ళీ నియోజకవర్గంలో చక్రం తిప్పాలనే ఆలోచనతో కొందరిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నప్పటికి మరో వైపు రాజకీయాలు కొనసాగిస్తున్నారు. నమ్ముకున్న నాయకులు నటేట ముంచే వెన్నుపోటు రాజకీయాలు చేయడం శ్రీశైలం నియోజకవర్గంలోని కొందరి కీలక పాత్ర పోషించే నేతలకే సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు, మేదావులు, చర్చించుకుంటున్నారు. ఏదిఏమైన్నటికి శ్రీశైలం నియోజక వర్గంలో మరో ఆరు నెలలో జరగబోయో స్థానిక సంస్థల ఎన్నికలపై ఏ పార్టీ పట్టుసాదిస్తాది అనే ప్రణాళికలను ఆ పార్టీ నేతలు సిద్దం చేస్తున్నట్లు సమాచారం.

# మైనర్ బాలికపై లైంగిక దాడి

**– పోక్సో కేసు నమోదు..**

**డోన్,ఏప్రిల్15,ప్రభాతవార్త**

నంద్యాల జిల్లాలోని డోన్ టౌన్ అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఒక ఫోక్సో కేసు నమోదు అయ్యింది.ఈ కేసులో 9 సంవత్సరాల బాలిక తన దగ్గరి బంధువు చేత డోన్ పట్టణ శివారులో లైంగిక దాడికి గురైంది.ఏప్రిల్14న సాయంత్రం 4గంటల సమయంలో నిందితుడు బాలికకు కొత్త బట్టలు కొనిస్తానని చెప్పి ఆమె ఇంటికి వచ్చాడు.అతని మాటలను నమ్మిన బాలిక అతనితో మోటర్‌సైకిల్‌పై వెళ్లింది.నిందితుడు ఆమెను డోన్ పట్టణ శివారులకు తీసుకెళ్లి అక్కడ ఆమెపై లైంగిక దాడి చేశాడు.ఆ తర్వాత ఆమెను తిరిగి ఇంటికి తీసుకొచ్చాడు.బాధిత బాలిక తర్వాత ఈ విషయాన్ని తన తల్లికి చెప్పింది.తల్లి ఫిర్యాదు ఆధారంగా ఈనెల15న డోన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయబడింది.

## వైకాపా కార్యకర్త మృతికి మాజీ ఎంఎల్ఏ సంతాపం



**చాగలమర్రి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండలంలోని ముత్యాలపాడు గ్రామసమీపం లోని నెలవంక వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చాగలమర్రికి చెందిన వైకాపా కార్యకర్త అనిల్ మృతిచెందారు. సమాచారం అందిన వెంటనే ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి మంగళవారం చాగలమర్రిలోని వినాయకనగర్‌కు చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గంగుల బ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ అనిల్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారన్నారు. అర్ధాంతరంగారోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమంటూ దిగ్భ్రాంతిని వక్తం చేశారు. అనిల్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో వైకాపా రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్‌బాబులాల్, వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కష్టాన్ని, ప్రతిభను నమ్ముకుని ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తున్న అక్కాచెల్లెమ్మలకు అభినందనలు

**– నంద్యాల మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి**

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**

శిల్పమహిళా సహకార్‌బ్యాంకు ద్వారా రుణాలను పొందిన ప్రతి అక్కాచెల్లెమ్మ తమ కష్టాన్ని, ప్రతిభను నమ్ముకుని వ్యాపారాలను చేస్తూ ఆర్థికాభివృద్ధి సాధించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శిల్పాసేవాసమతి కార్యాలయంలో 102మంది మహిళలకు రూ.15,94,000 విలువగల చెక్కులను రుణాలుగా ఆయన అందజేశారు. అనంతరం వివిధ వ్యాపారాలు చేస్తున్న మహిళలు వారి వ్యాపార అనుభవాలను, విజయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు శిల్పాకుటుంబం



శిల్పాసేవాసమితిని ప్రారంభించిందన్నారు. నాటి నుంచి నేటివరకు ఎటువంటి లాభాపేక్ష లేకుండ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామన్నారు. అయినప్పటికి ఈ సేవలను అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. శిల్పామహిళా సహకారబ్యాంకు ద్వారా రుణాలు పొందిన అక్కాచెల్లెమ్మలు తమ కష్టాన్ని, ప్రతిభను నమ్ముకుని వ్యాపారాన్ని చేస్తూ తమ కాళ్లపై నిలబడుతూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.మరింత అభివృద్ధి సాధించి అనేక మంది పేద మహిళలకు ఉపాధికల్పించాలని కోరారు. మహిళలు ధైర్యంగా కుటుంబాన్ని నడిపించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. ఈ కార్య క్రమంలో శిల్పా మహిళా బ్యాంకు డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పాసేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది, మహిళాబ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా ఎస్పిఇ అదిరాజ్‌రాణాసింగ్ ఆదేశాలమేరకు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా విస్తృతంగా మంగళవారం విసిబుల్ పోలీసింగ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ముఖ్యమైన కూడళ్లు, నేరాలు జరిగేందుకు అవకాశమున్న ప్రాంతాల్లో పర్యటించడంతో పాటు డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గ్రామాల్లో పర్యటించి అధిపత్యాల పోరులో గొడవలకు దిగి ప్రాణాలు పోగొట్టుకోవద్దని, దీని వల్ల కుటుంబాలు రోడ్డునపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుటుంబాల్లో పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్న వారు ఉన్నారని, వారికి ఏదైనా ఉదో  ్యగం వచ్చినప్పుడు ఖచ్చితంగా పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఆ



కుటుంబంలో ఎవరిపైన అయినా కేసులు ఉంటే సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదన్నారు. పోలీసు కేసులు ఉంటే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి తకు ్కవ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చునని, అలాగే బ్యాంకు నుంచి రుణం మంజూరు అయిందని మీ ఫోన్‌కు ఓటిపి వస్తుంది చెప్పమని అడుగుతారు కనుక ఓటిపి వివరాలు తెలుపవద్దని సూచించారు. ఎవరైనా ఓటిపి చెబితే బ్యాంకు ఖాతాలోని డబ్బులు ఖాళీ అవుతాయన్నారు. అలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి 1930కి ఫోన్ చేసి వివరాలు తెలిపితే సైబర్‌నేరగాళ్ల ఖాతాను సీజ్ చేసి మీ డబ్బును అకౌంటులోకి జమచేసే వీలుంటుందన్నారు. ప్రస్తుత వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశము ఉన్నందున ఎవరైనా ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు పోలీస్‌స్టేషన్లో సమాచారం ఇస్తే ఆ ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. రోడ్డుప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని పోలీసుఅధికారులు తెలియజేశారు.

## మంత్రి గారు మీరే న్యాయం చేయండి

**– కుమ్మరిదిడ్డివాసులు**

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్15, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని రాజవీధిలో గల ఆంజనేయస్వామి దేవస్థానం వెనుక కుమ్మరిదిడ్డిలో నివాసముండే గౌండా మేస్త్రీ నీలి శేఖర్ మరియు ఆయన ముగ్గురు కుమారులు నిబంధనలకు విరుద్ధంగా నాలుగు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. అయితే నీలి శేఖర్ కుమారులు కూడా గౌండాలు కావడంతో సర్కారు రస్తాను ఆక్రమించి తమ ఇళ్లను కట్టుకుంటున్నారు. అయితే ఇదే అదునుగా చేసుకుని వారి ఇంటికి ఎదురుగా



ఉండే మోపూరి రామయ్య కూడా నాకు రిజిస్టర్ పట్టా ఉందంటూ రోడ్డు మీదకు గోడ కట్టుకోవడం జరిగింది. వీరి ఇరువురి కుటుంబాలు రోడ్డు ఆక్రమించడం వల్ల కుమ్మరిదిడ్డిలోకి ట్రాక్టర్ పోయే రస్తా కాస్త నడక రస్తాగా మారింది. ఈ ఇరు కుటుంబాల పంతం వల్ల దాదాపు 200 కుటుంబాలు నష్టపోతున్నాయని కుమ్మరిదిడ్డివాసులు వాపోతున్నారు. ఇందుకు తమకు న్యాయం చేయాలని కుమ్మరిదిడ్డివాసులు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కోరుతున్నారు.

## ఎస్సీలు సబ్సిడీ రుణాలకోసం ధరఖాస్తు చేసుకోండి

**గోనెగండ్ల, ఏప్రిల్, 15, ప్రభాతవార్త**



ప్రభుత్వం సబ్సిడీ రుణాలకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మణి మంజరి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని ఎస్సీలు మాల, మాదిగ కులాలకు చెందిన లబ్దిదారులు సబ్సిడీ రుణాలు కోసం ధరఖాస్తును మే 10వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన అబ్ధిదారులకు బ్యాంక్ అనుసంధానంతో సబ్సిడీ రుణాలు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ రుణాలు కోసం ఏపీబీఎంఎంఎస్ అను వైబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పిల్లల మొదటి సంరక్షణపై శ్రద్ధ వహించాలి




**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** పిల్లల మొదటి వెయ్యిరోజుల సంరక్షణపై శ్రద్ద వహించాలని, అలాగే రక్తహీనత కలుగకుండా పౌష్టికాహారం తీసుకొని పరిశుభ్రంగా ఆరోగ్యమైన జీవనశైలిని అలవర్చుకునేవిధంగా కార్యకర్తలు తల్లులకు వివరించాలని సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత కర్నూ ్నలు హాస్పిటల్ మానసిక వ్యాధుల డాక్టర్ యతిరాజు, సిడిపిఓ తేజేశ్వరీలు తెలిపారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం అవరణలో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలోని ఆరు మండల అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సుజాత ఆసుపత్రి కానువులు, రక్తహీనత పోషకాహారం పరిశుభ్రతలపై డాక్టర్ యతిరాజు, మానసిక సమస్యలు గర్భవతి నుండి రెండు సంవత్సరాల శిశువు వరకు సంరక్షణపై సిడిపిఓ తేజేశ్వరీ పిల్లల్లో ఉబకాయం పోషకాహారంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో ఆరు మండలాల సూపర్‌వైజర్లు, మెప్మా హాసినా, ఎ ఎన్ ఎం లు, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జరిమానా

**రుద్రవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

రు ద్రవరం మండల పరిధిలో డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన ముగ్గురు ముద్దాయిలకు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించినట్లు రుద్రవరం ఎస్ఐ వరప్రసాద్ మంగళవారం తెలిపారు. పట్టుబడిన ముద్దాయిలను ఆళ్లగడ్డ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుచగా జడ్జి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ఊహించని ఘటనలు చోటుచేసుకుంటే కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయన్నారు. కుటుంబీకులను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని ఎస్ఐ సూచించారు.

## హుండీచోరీ కేసులో నిందితులు అరెస్టు

**మంత్రాలయం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**



మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పరమాన్‌దొడ్డి తాండ గ్రామంలో సోమవారం జరిగిన హుండీచోరీ కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు మాధవర ం ఎస్ఐ విజయ్‌కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గ్రామంలో ఉన్న మారెమ్మదేవి ఆలయంలో సుమారు రూ.2000 చోరీకి గురైనట్లు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం గ్రామానికి చెందిన చిన్నఈరన్న, కౌతాళం మండలం ఉరుకుంద గ్రామానికి చెందిన జోగి లక్ష్మణ్ణ అనే ఇద్దరు వ్యక్తులు ఈ హుండీ నగదును చోరీ చేసినట్లు గుర్తించారు. వీరిని సు ంకేశ్వరి క్రాస్‌వద్ద అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వీరివద్ద నుండి రూ.2000 నగదును రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు.

## ఆలమూరులో ఉచిత మెగావైద్యశిబిరం

**రుద్రవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మండలంలోని ఆలమూరు గ్రామంలోని బస్టాండు వద్ద ఉన్న శివాలయం ఆవరణంలో మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డకు చెందిన డా.వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యనిపుణుల బృందం రోగులను పరీక్షించి ఉచితంగా మందులను



అందజేశారు. ప్రముఖ దయాబెటిక్ వైద్యనిపుణులు డా.యశ్వంత్‌రెడ్డి, ఆర్థోవైద్యనిపుణులు డా.టిఎన్.లక్ష్మిరెడ్డి, కంటివైద్యనిపుణురాలు డా.చంద్రిక రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. కంటి వైద్యనిపుణురాలు డా.చంద్రిక కంటి సమస్యలు ఉన్న వారికి తమ ఆసుపత్రి నందు ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించి అద్దాలు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్పెషలిస్టు డాక్టర్లు డా.లక్ష్మిరెడ్డి, డా.యశ్వంత్‌రెడ్డిలు మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ డా.వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఆధ ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని పలు గ్రామాలలో ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటుచేశామన్నారు. ఇప్పటి నుంచి ప్రతి మంగళ, శుక్రవారం ఏదో ఒక గ్రామంలో తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. జూనియర్ డాక్టర్ హర్షిత, ఫార్మసిస్టు మధుసూదన్, వైద్యసిబ్బంది రవి, బాచేపల్లి తండా కృష్ణానాయక్, అప్తాలమిక్ అసిస్టెంట్ అజయ్, నర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాలకు అన్‌లైన్‌లో అప్లయి చేసుకోండి

**కల్లూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**

నిరుద్యోగ యువతీ యువకులు 10-05-2025 వరకు స్వయం ఉపాధి పథకాల కొరకు అన్‌లైన్‌లో అప్లయి చేసుకోవాల్సిందిగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మండలంలోని చిన్నటేకూరు, కొంగనపాడు, తడకనపల్లె, ఓబులాపురం తాండ, వర్ణ, నాయకల్లు, బస్తిపాడు, ఏ గోకులపాడు, బొల్లవరం, చెట్ల మల్లాపురం, పుసులూరు, ఉలిందకొండ, కొల్లంపల్లి తాండ, నెరవాడ, పెద్దకొట్టాల, యాపర్లపాడు, కె మార్కాపురం, పెద్ద టేకూరు, రెమదూరు మరియు సల్కాపురం గ్రామాల్లో షెడ్యూల్డ్ కులంలకు చెందిన బిపిఎల్ కేటగిరిలోని 21-50 సంవత ్సరాల వయసుగల వారు అన్‌లైన్‌లో అప్లయి చేసుకోవాలని పూర్తి వివరాలకు సంబంధిత గ్రామ సచివాలయం నందు సంప్రదించాలని కల్లూరు మండల ఎంపీడిఓ జి నాగేశాచలరెడ్డి తెలిపారు.

## కాళికా మాత అమ్మవారికి చల్లధనం బోనాలు సమర్పణ

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ విశ్వరూపనగర్‌లోని శ్రీశ్రీశ్రీ కాళికామాత అమ్మవారికి శ్రీరామనవమి అనంతరం వచ్చే మంగళవారం చల్లదనం బోనాలు నిర్వహించడం అనవాయితీ. ఈ ఏడాది కూడ చల్లనదం బోనాలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యుడు విజయ్‌కుమార్ ఆచారి ఇంటి వద్ద నుండి మేళ తాళాలు, తప్పెట్ల మధ్య బోనాలు తీసుకొని వచ్చి భక్తులందరు కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు విల్లనూరు చంద్రశేఖర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర ్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ చైత్రం వైశాకం మాసాల్లో ఎండల వేడి నుండి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగించాలని ప్రజలందరు ఆయురారోగ్య సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్ ్థించి పూజలు నిర్వహించామన్నారు. అనంతరం చేరవచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫార్మసిస్ట్ గ్రేడ్-2, ల్యాబ్ టెక్నిషియన్, డేటా ఎంట్రీ అపరేటర్ మెరిట్ లిస్టు నేడు ఎన్ఐసి వెబ్‌సైట్‌లో

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పట్టణ ఆరోగ్యకేంద్రాల్లో ఫార్మసిస్టు గ్రేడ్-2, ల్యాబ్ టెక్నిషియన్, డేటాఎంట్రి అపరేటర్, లాస్ట్ గ్రేడ్ సేవిసుస్ (ఎల్‌జిఎస్) పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూల ద్వారా అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది. వీటికి సంబంధించిన మెరిట్ లిస్టు జాబితాను ఎన్ఐసి వెబ్‌సైట్ నందు 16వ తేది అనగా నేడు ఉంచబడునని అభ్యర్థులకు ఏవేని అభ్యంతరాలుంటే 21 సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని తెలిపారు.

## ఉపాధి కూలీలను మరిచిన కూటమి ప్రభుత్వం

**పత్తికొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మండలంలోని ఉపాధి కూలీలకు వేతనాలు వేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం చూస్తే ప్రభుత్వం ఉపాధి కూలీలను మరిచిపోయినట్లుగా ఉందనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఉపాధి కూలీల వేతనాలు వారి ఖాతాలలో వేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. రోజు ఉపాధి కూలీలు పని చేస్తేగాని పొట్టనిండని పరిస్థితి అని అలాంటి కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వక పోవడం దారుణమని, అధికారులకు ఒక్క నెల జీతం రాకపోతే నానా ఇబ్బందులు పడుతారని అలాంటి కేవలం కూలీమీద ఆధారపడి జీవిస్తున్న వారికి మూడు నెలలుగా వేతనాలు లేవని ఇప్పటికైన ప్రభుత్వం, అధికారులు స్పంధించి వెంటనే వేతనాలను కూలీల ఖాతాలలో వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, నెట్టేకనకయ్య, కృష్ణయ్య, పెద్దయ్య, శ్రీనువాసులు, నాగేంద్ర, మహిళలు పాల్గొన్నారు.

## అక్రమంగా తొలగించిన వీవోఏలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**బేతంచెర్ల, ఏప్రిల్15, ప్రభాతవార్త:** గ్రామాల్లో పొదుపు వీవోఏలుగా పనిచేస్తున్న వారిని అక్రమంగా తొలగించిన వీవోఏలను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వీవోఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, సీపీఎం మండల కార్యదర్శి మధుశేఖర్, వై.బి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక వీవోఏల కార్యాలయం నుండి వెలుగు కార్యాలయం వరకు వీవోఏల సంఘం మండల అధ్యక్షులు వెంకటరమణ ఆధ్వర్యంలో ర్యాలీగా వెలుగు ఆఫీస్‌కు చేరుకున్నారు. అనంతరం అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. చివరకు వెలుగు కార్యాలయానికి తాళాలువేసి మండలంలో గ్రామైక్య సంఘాల తీర్మానం లేకుండానే మండల ఐక్య సంఘం గతంలో తొలగించిన ఐదు మంది వీవోఏలతోపాటు ప్రస్తుతం అక్రమంగా తొలగించిన వీవోఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు, సీఐటీయు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా గద్దెరాళ్ల మారెమ్మవ్వ నెల దేవర

**– పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**దేవనకొండ, ఏప్రిల్15, ప్రభాతవార్త;** మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో వెలిసిన గద్దెరాళ్ల మారెమ్మవ్వ నెల దేవర మంగళవారం వైభవంగా జరిగింది. నియమ, నిష్టలతో తయారు చేసిన నైవద్యాన్ని బోనపు కుండల్లో పెట్టుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించడంతోపాటు పొట్టేళ్లను బలిదానం చేసి వారి మొక్కులను తీర్చుకున్నారు. నెల దేవర సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వేలాది మంది భక్తాదులు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నెల దేవరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ వంశీనాథ్ బందోబస్తు నిర్వహించారు.

## చేసేది చిరు వ్యాపారమే

**– ప్రతి ఏటా చన్నీటితో చలివేంద్రం – అభినందిస్తున్న మండలవాసులు**

**బేతంచెర్ల, ఏప్రిల్15, ప్రభాతవార్త:** జీవనోపాధికై ఓ చిరు వ్యాపారి టీవీలు, రేడియోలు మెకానిజమ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తనతోపాటు ఉన్న పేదలు, బాటసారులు వేసవిలో దాహార్తితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్య ంతో తాను చేస్తున్నది చిరు వ్యాపారమైనా మిత్రులు, ఇతరుల సహకారం అందినా లేకపోయినా చన్నీటితో కూడిన చలివేంద్రం ఏర్పాటు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న వ్యక్తి పలువురికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు. పట్టణంలోని సత్రం సమీపంలో ప్రధాన రహదారి వద్ద జయరాముడు అనే వ్యక్తి టీవీలు, రేడియోలు రిపేరు చేసూ ్త జీవనోపాధి సాగిస్తుంటాడు. ప్రతి సంవ త్సరం వేసవి కాలం వచ్చిందంటే ఎక్కడాలేని విధంగా కూలింగ్ వాటర్‌తో తన షాప్ ముందే వాటర్ క్యాన్లను ఉంచడం జరుగుతుంది. పట్టణంతోపాటు మండలంలో ఎంతో మంది ధనికులు ఉన్నా కేవలం ఫోటో కోసమో, బ్యానర్లు పెడుతూ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం శరమాములే. ఈ చిరు వ్యాపారి మాత్రం ఒకరోజుకు దాదాపుగా 50 కూలింగ్ వాటర్ క్యాన్లు అయిపోయినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అటువైపు వెళ్లే బాటసారులందరికి చల్లని నీటితో దాహార్తిని తీర్చడం ప్రశంసనీయంగా మారింది. దాతలు సహకరిస్తే తాను చేస్తున్న సేవలో భాగస్వాములను చేసుకోవడం లేదంటే తన సొంత ఖర్చులతోనే వేసవి కాలం ముగిసేంత వరకు చల్లని నీటితో చలివేంద్రాన్ని కొనసాగించడం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇతని సేవలను పలువురు ప్రశంసించడంతోపాటు మార్గదర్శకంగా తీసుకుని ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరుకుందాం.

## ఐరన్‌బండ బి.సెంటర్‌లో గడ్డివాము దగ్ధం..

**– రూ.50 వేలు ఆస్తి నష్టం...**

**దేవనకొండ, ఏప్రిల్15, ప్రభాతవార్త;** మండలంలోని ఐరనన్ండ బి.సెంటర్‌లో కురువ దస్తగిరి అనే రైతు పొలంలో వేసిన గడ్డివాముకు మంగళవారం నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో రైతుకు రూ.50 వేల దాకా ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదం ఎలా జరిగిందో తెలియాల్సి ఉంది. బాధితా రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముస్లీం వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**– బిజెపి, కూటమి ప్రభుత్వ వైఖరిపై కన్నెర జేసిన ముస్లీంలు – నినాదాలతో హోరెత్తిన ప్రదర్శనలు**

**కోడుమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం కొత్తగా చట్టం చేసిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ మంగళవారం కోడుమూరులో ముస్లీంలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక ముస్లీంల షాదీఖానాకు కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాల నుంచి ముస్లీంలు భారీగా తరలొచ్చారు. అక్కడి నుంచి ముస్లీంలు పట్టణ పురవీధుల గుండా భారీ ప్రదర్శనలు నిర్వహించారు. పాతబస్టాండు నుంచి తాహశీల్దార్ కార్యాలయం వరకు ముస్లీంలు భారీ ర్యాలీలను నిర్వహించారు. ఈ ర్యాలీల్లో ఆయా గ్రామాల నుంచి కదిలొచ్చిన ముస్లీం సంఘాల ప్రతినిధులంతా దేశ ప్రధాని నరేంద్రమోడీ, కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ముస్లీంలను సంక్షేమాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన కూటమి ప్రభుత్వం డౌన్ .. డౌన్ అంటూ నినాదాలు చేశారు. ముస్లీం హక్కులను కాలరాచేందుకు ప్రయత్నించిన కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఎదుట గంట సేపు ధర్నా చేశారు. ఆ తరువాత పలు డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు ముస్లీం సంఘాల ప్రతినిధులు అందజేశారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర అవాజ్ కమిటి ఉపాధ్యక్షులు సుబాహాన్, స్థానిక ముస్లీంలు ఇంతీయాజ్ భాష, ఎక్బాల్, ముప్తి, మన్సూర్, సాజిత్, ముస్తాఫా, ఆఫిస్, అజీమ్, రహంతుల్లా, బషీర్, అబ్దుల్ వాహబ్, షఫీ, ఖాజా, నిసార్, జంకానం ఇంతియాజ్, ఖాజాహుస్సేన్, సుబాన్, గఫూర్‌మియ్యా, జబ్బార్, ముల్లాజలీల్ పాల్గొన్నారు.

## అప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్‌చేయాలి

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా అపా ్కస్‌లో పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసి కార్మికులకు రూ.21వేల వేతనం చెల్లించాలని కోరుతూ మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార ్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కె.మహమ్మద్‌గౌస్, సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ జిల్లా నాయకులు భాస్కరాచారి, నంద్యాల మున్సిపల్ వర్కర్ష యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, ఉపాధ్యక్షులు రామక్రిష్ణ, బాలదుర్గన్న, ఆదాము, సహాయకార్యదర్శులు కృష్ణయ ్య, మురళి, సిద్దయ్యతో పాటు వాటర్, పంప్‌హౌస్, తదితర కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.మహమ్మద్‌గౌస్, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ నంద్యాలలో 268మంది అప్కాస్ కార్మికులు ఉన్నారన్నారు. అప్కాస్ రద్దు చేస్తే ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించకుండ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వారిని రెగ్యులర్ చేయాలని వారు డిమాండు చేశారు.

## మూల పెద్దమ్మ తల్లి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి

**– అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే**

**గడివేముల, ఏప్రిల్15, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన భక్తుల పాలిట కొంగుబంగారంగా నిలిచి విరాజిల్లుతున్న శ్రీ మూలపెద్దమ్మ తల్లి అమ్మవారిని మంగళవారంనాడు నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలపెద్దమ్మ తల్లి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఈవో రామలింగారెడ్డి, ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య, ఆలయ పూజారులు అతిథి మర్యాదలతో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామికి శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బొంతల మధుసూదన్‌గుప్తా, వైసీపీ నాయకులు నంద్యాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

**–జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్**

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి**



జిల్లాలో వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాసపథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా రెవెన్యూఅధికారి రామునాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ చాంబర్‌లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కమిటీ కన్వవర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామునాయక్ మాట్లాడుతూ మొదటి విడతలో 26,785మంది వయోజన నిరక్షరాస్యుల్లో 23,861మందిని అక్షరాస్యులుగా తీరి ్చదిద్ది పరీక్షలు నిర్వహించగా 23,224మంది ఉతీ ్తర్ణులయ్యారన్నారు. రెండవ విడతలో 30,443 మంది వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. క్షేత్రస్థాయిలో చదువుకున్న వారిని గ్రూప్‌లీడర్లుగా నియమించి అక్షరాస్యులుగా చేయాలని డిఆర్‌డిఏ పిడికి సూచించారు. వయోజన విద్య ఉపసంచాలకులు చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మహిళలు సంతకంపెట్టేలా, చదివేలా విద్యను బోధించాలన్నారు. రెండవవిడత ఉల్లాస్ కార్యక్రమాన్ని ఈనెల 16నుంచి ఆరురోజుల పాటు సర్వేమొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించేం దుకు దృష్టిపెట్టాలన్నారు. మే 5నుంచి సెప్టెంబరు వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టా లన్నారు. కమ్యూనిటీసెంటర్లు, అంగన్‌వాడీకేంద్రాలను అక్షరాస్యత కేంద్రాల కోసం వినియో గించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, డిపిఓ జమి ఉల్లా, డిఎల్‌డిఓ శివారెడ్డి, మెప్మా మేనేజర్ రాములు, డిఇఓ జనార్దనరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.1,01,116ల విరాళం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్15, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు అదే గ్రామానికి చెందిన నడిపన్నగారి తిమ్మయ్య కుమారుడు నడిపన్నగారి పెద్ద బాలసుబ్బరాయుడు ఆయన సతీమణి పుల్లమ్మ వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116ల తమ వంతు విరాళంగా ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు, వేద పండితులకు అందజేశారు. అనంతరం దాత కుటుంబ సభ్యులచేత ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. అనంతరం ఆలయం తరుపున దాత కుటుంబ సభ ్యలను శాలువతో, పూలమాలతో తగు విధంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ అర్చకులు, వేదపండితుల పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌ను దుర్భాషలాడిన ఈసిపై చర్యలు తీసుకోవాలి

**: వినతిపత్రం ఇస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు**

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** పాములపాడు మండలం వేంపెంట గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌పై నానా దుర్భాషలాడిన ఉపాధి హామి పథకం ఈసీ ముల్లా మహమ్మద్ గౌస్‌పై చర్యలు తీసుకోవాలని టెక్నికల్ అసిసె ్టంట్‌లు, ఫీల్డ్ అసిసె ్టంట్‌లు ఏవో గాయత్రికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా టెక్నికల్ అసిసె ్టంట్ శ్రీధర్ మాట్లాడుతూ వేంపెంట గ్రామంలో ఫీల్డ్ అసిసె ్టంట్‌పై బూత్ పదజాలంతో దుర్భాషలాడి అవమానపరిచి బెదిరింపు దొరణికి గురిచేస్తున్నారని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిబంధనల మేరకు విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిసె ్టంట్‌ను బెదరింపుల దొరణికి గురిచేయడం, దురా ్భషలాడడం సరైది కాదని తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిసె ్టంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ అపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరిత్యాలపై అవగహన పెంచుకోండి

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్నటువంటి మండల పరిపాలన కార్యాలయంలో మంగళవారం ప్రకృతి వైపరిత్యాల వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించడానికి మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చాల వరకు రైతులు ఎంతో ఖర్చుచేసి వరి, మిరప పంటలను సాగుచేయడం జరిగింది. అనుకోకుండా అకాలవర్షాలు వస్తున్నాయి. దాని వల్ల రైతులు పండించే పంటలు మొత్తం తడిసి ముద్దయి నాణ్యమైన ధరలకు అమ్ముకోలేక నష్టపోయే పరిస్థితి వస్తుందన్నారు. అలా జరగకుండా రైతులకు ధాన్యం తడవకుండా తారపట్టలు, టార్పిలిన్ కప్పుకునేవిధంగా చూడాలని రైతులకు అన్నివిధాలుగా తగు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించాలని విఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.


## మట్కారాయుళ్లు అరెస్ట్..రిమాండ్..

**కోసిగి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండల పరిధిలోని డి.బెళగల్ గ్రామానికి చెందిన బింగి వెంకటేశులు మరో ఇద్దరు వ్యక్తులు కలిసి మట్కా ఆడుతుండగా వారిపై దాడి చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి మంగళవారం విలేకర్లకు తెలిపారు..డి.బెళగల్ గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం సమీపంలోవీరు ముగ్గురు మట్కాను నిర్వహిస్తు అలాగే అక్రమ మద్యంను విక్రయిస్తున ్నట్లు వచ్చిన సమాచారంతో తన సిబ్బందితో కలసి ఎస్ఐ వారిపైదాడి చేయడం జరిగింది.. కాగా ఇందులో ఇద్దరు వ్యక్తులు పరారి కాగా బింగి వెంకటేశ ్వర్లును అదుపులోకి తీసుకుని తన వద్ద నున్న మట్కాచీటీలు ఇందుకు సంబందించిన రూ.11,500లను అలాగే 240 అక్రమ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసున్నట్లు తెలిపారు..అరెస్ట్ చేసిన బింగివెంకటేశ్వర్లను రిమాండ్‌కు పంపినట్లు, పరారిలో ఉన్న వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు..ఎక్కడైన మట్కా ఆడుతున్నట్లుతెలిస్తే తనకు ఫోన్ చేయాలని, అలాగే అక్రమ మద్యం రవాణా గానీ, విక్రయం గాని జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే తన సెల్‌కు సమాచారంఅందించాలని, అలా సమాచారం అందించిన వారి పేర ్లను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు..

## ఇంటింట చేపట్టే స్వమిత్వ ఆభాది రీసర్వేను పడగ్బందిగా చేపట్టాలి

**గోనెగండ్ల, ఏప్రిల్, 15, ప్రభాతవార్త :**



త్వరలో ఇంటింట చేపట్టే స్వమిత్వ ఆభాది రీసర్వేను సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సబ్బంది పగడ్బందీగా చేపట్టాలని ఆదోని డీఎల్‌పీవో నూర్జహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగ ండ్లలోని పంచాయతీ కార్యాలయంను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలిం చారు. ఇప్పటి వరకు ఇంటి పన్నులు ఎంత శాతం వాసూళ్లు చేశారని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పన్నుల వసూళ్లు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే స్వమిత్వ ఆభాది రీ సర్వే పగడ్డందీగా జరపాలని కోరారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. వచ్చే మే, జూన్ నెలలో ప్రతి గ్రామంలోఈ పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో రీ సర్వే జరుగుతుందని ఈసర్వేలో ప్రతి ఇంటి సరిహద్దులు కొలతలతో కూడిన డిజిటల్ పత్రం ను సరిచేసి ఇంటి యజమానికి అందజేయ బడుతుందని ఆమె తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ రీ సర్వేకు సహకరించాలని కోరారు. చెత్త నుంచి సంపదను ీ సృష్టించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి కోరారు. రోజుకు ఎంత చెత్త సేకరిస్తున్నారు. సేకరించిన చెత్త తో ఎంత వరకు వర్మికంపోస్టు తయారు చేస్తున్నారు. వర్మీ కంపోస్టు ను ఎలా తయారు చేస్తున్నారు. తయారు చేసిన కంపోస్టును ఎంత మేర అమ్మకాలు జరుపుతున్నారని పంచాయతీ కార్యదర్శి సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల దగ్గర ఉన్న చెత్తను తీసుకువచ్చి వర్మికంపోస్టు ఎరువును తయారు చేసి అమ్మకాలు జరిపి ఆయా పంచాయతీలకు ఆదాయం తీసుకువచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ హైమావతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గోరుకల్లు రిజర్వాయరు మరమ్మత్తులు చేపట్టి రైతులకు భరోసా కల్పించాలి

**- రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి**



**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త ప్రతినిధి** ఎస్ఆర్‌బిసిలో కీలకమైన గోరుకల్లు రిజర్వాయరు నిర్మాణం, మరమ్మత్తులు పూర్తిచేసి ఆయకట్టుకు, ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని రాయలసీమ సాగునీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. గోరుకల్లు రిజర్వాయరు మరమ్మత్తులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరుతూ రాయలసీమసాగునీటి సాధనసమితి అనుబంధ సంస్థ ఎస్ఆర్‌బిసి ఆయకట్టు పరిరక్షణసమితి ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం మండల తహశీల్దారు కార్యాలయం వద్ద ఎస్ఆర్‌బిసి ఆయకట్టు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జాదశరథరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తూ రాయలసీమలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు అంటూ ఎస్ఆర్‌బిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్ఆర్‌బిసి ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకు గోరుకల్లు రిజర్వాయరు గుండెకాయవంటి దన్నారు. ఆనాటి ప్రధాని పివి.నరసింహారావు సహకారం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. వెనుకబడిన రాయలసీమలోని 1,90,000 ఎకరాల్లో సిరులు కురుపించే అవకాశం ఈ ప్రాజెక్టు కల్పించిందన్నారు. ఎస్ఆర్‌బిసి ఆయకట్టుకు నీరు సకాలంలో సక్రమంగా అందించడానికి గోరుకల్లురిజర్వాయరు కీలకమైనదన్నారు. గోరుకల్లురిజర్వాయరు భద్రతకు కీలకమైన నిర్మాణాలను ఐదు సంవత్సరాల క్రితం అర్థాంతరంగా ఆపారని, దీనికి తోడు రిజర్వాయరు రివిట్‌మెంట్ కూడ క్రిందకు జారిందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం రిజర్వాయరులో నీరు ఉన్నప్పుడు బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోరుకల్లు వరకు ఉన్న కాలువ ద్వారా రోజుకు రెండు టిఎంసి నీటిని రిజర్వాయరులో నింపడానికి అవకాశముందన్నారు. అయితే రిజర్వాయరు తెగిపోతుందన్న భయంతో కవలం అర టిఎంసి నీటిని మాత్రమే రిజర్వాయరులోనికి తీసుకువస్తున్నారన్నారు.దీని వలన శ్రీశైలంలో వరదనీరు ఉన్నప్పటికి రిజర్వాయరులో నీటిని నింపుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. శ్రీశైలం వరద ఉన్న సందర్భంలో సకాలంలో గోరుకల్లు నింపలేకపోతే 1,90,000 ఎకరాల ఎస్ఆర్‌బిసి ఆయకట్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు కీలకమైన గండికోటకు, మైలవరం, అవుకు రిజర్వాయర్లకు గోరుకల్లు రిజర్వాయరు నుంచి కృష్ణా జలాలను పంపవలసి ఉంటుందన్నారు. ఈ రిజర్వాయర్ల ఆధారంగా 1,50,000 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. అత్యంతకీలకమైన గోరుకల్లు రిజర్వాయరు భవిష్యత్తు మీద ఆధారపడిన సుమారు మూడులక్షల ఎకరాల ఆయకట్టు ద్వారా ప్రతి ఏటా 3000కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పాదన జరుగడమే లక్షలాదిమంది ప్రజలకు తాగునీరు లభిస్తున్నదన్నారు. ఈ రిజర్వాయరు నిర్మాణం, మరమ్మత్తులు పూర్తి చేయకపోతే వ్యవసాయ ఉత్పాదన నష్టం, లక్షలాది ప్రజలకు తాగునీరు ఇబ్బందితో పాటు గోరుకల్లు నుంచి నంద్యాల పట్టణం వరకు ప్రజల ప్రాణాలకు భరోసా లేకుండ పోతున్న విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ పాలకులు తక్షణమే రిజర్వాయరు భద్రతను గమనంలోనికి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఆర్‌బిసి పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీటి హక్కులున్న ఎస్ఆర్‌బిసి ప్రాజెక్టు పరిరక్షణకు కీలకమైన గోరుకల్లు రిజర్వాయరు మరమ్మత్తులకు నిధులు కేటాయించి వచ్చే ఖరీఫ్ సీజన్‌కు పనులు పూర్తిచేయాలని డిమాండు చేశారు. అనంతరం పాణ్యం తహశీల్దారు నరేంద్రకుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై తహశీల్దారు స్పందిస్తూ గోరుకల్లు రిజర్వాయరుపై రైతులు ఇచ్చిన వినతిపత్రమును జిల్లా కలెక్టరు, ఇరిగేషన్ డిపార్టుమెంటుకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌బిసి ఆయకట్టు పరిరక్షణ సమితి నాయకులు మురళీనాథ్‌రెడ్డి, గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డి, యాగంటిబసవేశ్వరరైతు సంఘం కన్వీనర్ ఎం.సి.కొండారెడ్డి, శేషారెడ్డి, సమాజ్‌వాద్‌పార్టీ నాయకులు శివకృష్ణాయాదవ్, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ ప్రతినిధి వనంవెంకటాద్రి, ఎన్ఎస్‌యుఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి, నెరవాడప్రసాదరెడ్డి, సూర్యమహేశ్వరరెడ్డి, మహిళా నాయకురాలు సీతక్క, ఎరువరామచంద్రారెడ్డి, న్యాయవాది అసదుల్లా, కొణిదేడు శంకరయ్య, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు**

**పగిడ్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం రద్దు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ముస్లీం సోదరులకు పిలుపు నిచ్చారు. మంగళవారం పగిడ్యాల మండలంలో చట్ట రద్దు చేయాలనీ సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులతో స్థానిక బస్టాండు నంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించడం అప్రజాస్వామికమన్నారు. స్వాతంత్ర్యఉద్యమంలో ఏపాత్రలేని బ్రిటీష్ వాళ్లకు ఏజెంటుగా పనిచేసిన పార్టీ ప్రస్తుతం దేశాన్ని పాలిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగులకు మడుగులొత్తుతూ రాష్ట్రఉపముఖ్యమంత్రి సనాతన ధర్మం అంటూ కొత్తరాగం అందుకున్నారన్నారు.ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలియకుండానే దొంత ఉత్తర్వులు వెలవడుతున్నాయన్నారు. పాలకులు రాజ్యాంగానికి కట్టుబడి ఉంటారాలేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి లొంగిపోయి లౌకికవాదానికి ముప్పుతెస్తారా అనేది తెలుసుకోవాలన్నారు. టిడిపి జనసేన, వైసిపి అందరూ లౌకికవాదం మత సామరస్యానికి మద్దతుగా పోరాటానికి వీదుల్లోకి రావాలన్నారు. అప్పుడే ఆంధ్రప్రదేశ్ ఐక్యత ,ప్రజాస్వామ్యం మత సామసర్యం నిలబడుతాయన్నారు. దేశంలో పురాతన కాలం నుంచి అనేక కులాలు ,మతాలవారు కలిసి వెలిసి ఉండేవారని ముస్లీంలు అభివృద్ధికి రక్షణకు వక్ఫ్‌బోర్డు ఏర్పాటు చేశారనీ మోడీ ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు నిర్వీర్య చేయడ కోసం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ నాయకులు ఎం.సి మహమ్మద్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రఘురామమూర్తి, సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, మౌలీలు ప్రాతకోట యూనిస్, పగిడ్యాల ఖాదర్‌భాషా, సికిందర్, యూనష్, సమీవుల్లా, యూనిస్ సిద్దిక్ , అబ్దుల్ రహమాన్, ఉశేన్సా, అమీర్‌సాహెబ్లు అల్లాబకాష్, షావలి, సిపిఐ ఎల్‌లిబరేషన్ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, ఏపి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ, కెవిపిఎస్ నాయకురాలు ఉశేనమ్మ, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో ప్రథమస్థానంలో నిలిచిన శకునాల జట్టు

**పగిడ్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిఎస్ఐ గ్రామసంఘ సభ్యులు, యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలను నందికొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ పోటీలలో 17కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన విజేతలైన కబడ్డీ జట్లకు మంగళవారం నగదు బహుమతులను అందజేశారు. ప్రథమస్థానంలో శకునాల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో ఓకారం, మూడవ స్థానంలో నెహ్రూనగర్, నాల్గవ స్థానంలో ఆత్మకూరు, ఐదవ స్థానంలో జైభీమ్ లక్ష్మాపురం జట్టు నిలిచింది. ప్రథమ బహుమతి రూ. 20.000లు (దాతలు : మద్దిలేటి గౌడు, సిఎం షమీన్, డీలర్ ఎన్.అయ్యన్న, సిరిగిరి ఉశేనాలం ) రెండ వబహుమతి రూ. 15,000లు (దాతలు : ఆదోని సిఐ శ్రీరామ్,ఆర్‌టిసి పాశం బొజ్జన్న )మూడవ బహుమతి రూ. 10,000లు (దాతలు : బీరవోలు యం.నాగభూషణం) నాల్గవ బహుమతిరూ. 5,000లు (దాత : లక్ష్మాపురం జైభీమ్ రావ్) ఐదవ బహుమతిరూ. 3,000లు (దాత : లక్ష్మాపురం కొప్పులరాజు) నిర్వాహకులు దాతల చేతులమీదుగా నగదు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘ సభ్యులు బిందెల రాజబాబు, నాగరాజు, జంబులయ్య, జైబీమ్ నాగన్న, చంద్రపాలు, పాలమర్రి శేషన్న, సునీల్, స్వాములు, రంగన్న, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


# క్లస్టర్ యూనివర్శిటిలో శిక్షణ అభివృద్ధి కార్యక్రమం



**కర్నూలు విద్య, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** తిహాన్ ఫౌండేషన్ ఐఐటి హైదరాబాద్ వారి సహకారంతో ఐఐటి డిఎం కర్నూలు వాళ్ళ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం "రిమోట్లీ అపరేటెడ్ వెహికల్స్ డ్రోన్స్" నిర్వహించబడుతుంది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఏప్రిల్ 16 నుంచి 20వ తేది వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. క్లస్టర్ యూనివర్శిటి ఎస్సీ కులానికి చెందిన 50 మంది విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంది. వీళ్ళకు ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా ఇవ్వబడుతుంది. క్లస్టర్ యూనివర్శిటి 50 మంది ఇతర కులాల విద్యార్థులకు బూట్ క్యాంపు డ్రోన్ టెక్నాలజి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. శిక్షణ కార్యక్రమం 16వ తేది ఉదయం 10 గంటలకు ప్రారంబించబడుతుంది. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ ఉప కులపతి ఆచార్య వి వెంకట బస్వరావు మరియు క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. శిక్షణ కార్యక్రమ కన్వీనర్ డా.మహమ్మద్ వాయిజ్, డా.ఎం పద్మావతి, శ్రీ లక్ష్మణ గుప్తా, కో ఆర్డినేటర్స్ డా.కె కృష్ణానాయక్, డా. పి కిశోర్ పాల్గొంటారు.


# జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరీకి ఉపాధి పనులు కల్పించాలి

**- ఉపాధి పనుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు - ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, ఏప్రిల్15, ప్రభాతవార్త;** వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఎంపీడీఓ వరలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం సాధ్నిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గూళ్యం, జె.హొసళ్లి, సిద్ధాపురం తదితర గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించలేదని, జీవనోపాధి కోసం వేరే ప్రాంతాలకు కూలీలు పనులకు వెళ్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వల్లే వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడంలేదని మండిపడ్డారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఉపాధి పనులు ప్రారంభించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# అంబేద్కర్ జయంతిని అవమానపరిచిన కూటమి ప్రభుత్వం



**ఆదోని ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించకుండా కూటమి ప్రభుత్వం అవమానపరిచిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది, కెవిపిఎస్ నాయకులు తిక్కప్ప లు విమర్శించారు. మంగళవారం ఆదోని పట్టణంలోని స్థానిక మున్సిపల్ గ్రౌండ్ ఆవరణంలో నిర్వచించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఏ పార్టీ అధికారంలో ఉన్న అంబేద్కర్ జయంతిని ప్రభుత్వమే ఘనంగా నిర్వహించేదన్నారు. తెలుగుదేశం,జనసేన కూటమిలోకి బిజెపి చేరడంతో అంబేద్కర్ జయంతిని అవమానపరిచే విధంగా, ఆయన రాసినటువంటి రాజ్యాంగాన్ని మార్చాలన్న ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనికి తెలుగుదేశం ప్రభుత్వం కూడా వత్తాస్తు పలుకుతున్నదన్నారు. విజయవాడలో నిర్మించిన 125 అడుగుల ఎత్తులో సామాజిక న్యాయ మహా శిల్పాన్ని నిర్మిస్తే కూటమి ప్రభుత్వం పట్టించుకోకుండా ఆ శిల్పాన్ని ప్రవేట్ వారికి అప్పగించి సొమ్ము చేసుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ జయంతిని కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించలేదు కాబట్టి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మళ్లీ నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరకట్టు కృష్ణ, ములుగుందం సర్పంచ్ భర్త ఏసోబు,రాజు, బసాపురం ఈరన్న, వెంకటేష్,కుమార్,రవి వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శకం కావాలి

**- పదవ తరగతి తరువాత ఉన్నత విద్యలకు అవకాశాలు**

**- అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్15, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో యువతకు మార్గదర్శకంగా రెయిన్‌బో సొసైటీ ఉపయోగపడాలని అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ నందు గోకులదిన్నె గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి రెయిన్‌బో ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ రెయిన్‌బో ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారంతో పాలిటెక్నిక్ చేయు విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగానే విద్య, ఉచిత భోజన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. వృత్తి విద్య కోర్సులలో మంచి ప్రావీణ్యత సాధించాలని విద్యార్థులకు, యువతకు బీసీ రాజారెడ్డి సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ అయినా మానసిక ధృఢ సంకల్పంతో మరొకసారి ప్రయత్నం చేసి పరీక్షల్లో పాస్ కావాలని, ఫెయిల్ అయ్యామన్న విద్యార్థులు మానసికంగా కృంగిపోకూడదని, మనోధైర్యం చాలా గొప్పదని బీసీ రాజారెడ్డి తెలిపారు. అమ్మాయిలకు ప్రత్యేకంగా ఉమెన్స్ కాలేజిలల్లో సీటు ఇప్పించే కార్యక్రమాలు మరెన్నో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సొసైటీ పనిచేస్తుందని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న మధుసూదన్‌రెడ్డిని బీసీ రాజారెడ్డి అభినందించారు.

# ప్రారంభమైన వరి కోతలు..

**- మిషన్‌ల ద్వారా వరి కోతలు చేపట్టిన రైతన్నలు**



**హాలహర్వి, ఏప్రిల్15, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం, గూళ్యం, జె.హొసళ్లి, సిద్ధాపురం తదితర గ్రామాల్లో రబీలో ఎల్ఎల్‌సీ కాలువ కింద ఆయకట్టు భూముల్లో సాగుచేసిన వరి పంట కోతలు ప్రారంభమయ్యాయి. వరి పంట కోతల కోసం కర్ణాటక, తమిళనాడు నుంచి వరికోత మిషన్లు తీసుకొచ్చారు. ఎకరా వరి పంట కోతకు రూ.2 వేల నుంచి రూ.2500 వరకు తీసుకుంటున్నారు.

# మద్యం విక్రేతలు అరెస్టు


**క్రిష్ణగిరి,ఏప్రిల్15,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని క్రిష్ణగిరి గ్రామ శివారులోని గల ఉప్పరి మాదన్న పొలం దగ్గర ఉన్న చేపల గుంత వద్ద క్రిష్ణగిరి గ్రామానికి చెందిన పడిగె సుధాకర్,తుగ్గలి మండలం కొత్త పల్లె గుడిసెల గ్రామానికి చెందిన రాజేంద్రలు కర్ణాటకకు చెందిన మద్యంను విక్రయిస్తుండగా క్రిష్ణగిరి యస్.ఐ మల్లికార్జున తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నా రు.వీరి వద్దనుంచి 1248 ఒరిజనల్ ఛాయిస్90యం.ఎల్ టెట్రాప్యాకెట్స్‌ను స్వాదీనం చేసుకొని వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు

**- ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కౌలు గుర్తింపు కార్డులతో కౌలు రైతులకు గుర్తింపుతో పాటు హక్కులు ప్రయోజనాలు చేకూరుతాయని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. స్థానిక ఏవో కార్యాలయం నందు వారు మాట్లాడుతూ మండలంలోని సుమారు 600 మంది కౌలు రైతులు ఉన్నారని వారు కౌలుదారుల హక్కుల చట్టంపై కౌలు రైతులు భూ యజమానులు అవగాహన కలిగి అర్హులైన ప్రతి కౌలు రైతు అధార్ పట్టాదార్ పాసుబుక్కుతో పాటు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బంది లేదా గ్రామ రెవిన్యూ అధికారిచే కౌలు గుర్తింపు కార్డు పొందవచ్చని కౌలు గుర్తింపు కార్డుల వల్ల కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడి విత్తనాలు ఎరువులు పొందడానికి, పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి పంట నష్టం వాటిల్లినప్పుడు నష్టపరిహారం పొందానికి పంటల భీమాకు అర్హులవుతారన్నారు. కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి అంజిత్ కుమార్‌రెడ్డి, మహేంద్రయాదవ్ పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణి



**నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆరవ వార్డు నందు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులను పంపిణి చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ న్యాయవాది జాకీర్‌హుస్సేన్, 67,68 బూత్ ఇన్‌చార్జీలు అయిల్‌రవి, అనురాధ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి సభ్యత్వం కార్డులను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు దేశంలో ఎక్కడ లేని విధంగా టిడిపి కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం ఓ భరోసా అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్తార్‌మియ్య, మీనాక్షిదేవి, వహీద్,ఎల్లయ్యఆచారి, కళాకర్, శ్రీకాంత్‌గౌడ్, ఉపేంద్ర, అయ్యరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన కౌన్సిలర్ వాసీమ్

**- మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమక్షంలో వైఎస్సార్సీపీలోకి చేరిన కౌన్సిలర్**

**ఆదోనిలీగల్, ఏప్రిల్15, ప్రభాతవార్త;** కౌన్సిలర్ వాసీమ్ వైఎస్సార్సీపీలోకి చేరారు. ఈ మేరకు గురువారం ఆదోని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. వారు కౌన్సిలర్ వాసీమ్‌కు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ తల్లి లాంటి పార్టీ అని, ఈ పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. వచ్చే 2029 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత మొదలయ్యిందని, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యిందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కౌన్సిలర్ వాసీమ్ మాట్లాడుతూ ప్రాణం ఉన్నంతవరకు వైఎస్సార్సీపీలోనే కొనసాగుతానన్నారు. పార్టీ అభివృద్ధికి, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అంతకముందు కౌన్సిలర్ వాసీమ్ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆపర్టీ పట్టణాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డిలకు శాలువాలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



# సామాజిక సేవలకు ఉత్తమ పురస్కారం

**: కేఎల్ స్వామిదాస్ కు అంబేద్కర్ లైఫ్ అచిన్మెంట్ అవార్డు**

**: విక్టరీ ఫౌండేషన్ డైరెక్టర్ ఎస్ వై విజయ్ కుమారి**



**చిప్పగిరి, ఏప్రిల్, 15, ప్రభాతవార్త :** ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని అంచలవారీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం 30 సంవత్సరాలు నుండి ఉద్యమ బాట నడుపుతున్న ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ కు ఉత్తమ పురస్కార అవార్డు లభించడం పై వివిధ ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో విక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ వై విజయ్ కుమారి మాట్లాడుతూ అంబేద్కర్ 134 వ జయంతిని కసాపురం గ్రామంలో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర విక్టరీ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి శ్రీ డాక్టర్ ఎస్ వై విజయ కుమారి ఆధ్వర్యంలో శ్రీ సాయి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెడ్ , శ్రీ డాక్టర్ ప్రభాకర్ , శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవాలయం వ్యవస్థాపకులు శ్రీ తలారి పరుశురాముడు , సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీ డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ , పౌర హక్కుల సంఘం అనంతపురం జిల్లా నాయకులు మీ ఆదినారాయణ , విక్టరీ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మంజునాథ ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు జి పవన్ ఆంజనేయులు ,మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ , ఎమ్మార్పిఎస్ గుంతకల్ టౌన్ కార్యదర్శి జెన్నే. మస్తానయ్య, కసాపురం గ్రామ ట్యూషన్ మాస్టర్ శ్రీ జిలకర సురేంద్ర కసాపురం గ్రామ రాజకీయ నాయకులు గంతుల లక్ష్మన్న పూల ఆంజనేయులు బలిజ సంఘం నాయకులు రామాంజనేయులు , గ్రామ ప్రజలు మహిళలు విక్టరీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ ను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి లైఫ్ అచీవ్మెంట్ అవార్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి మెమొంటోను అందజేసిఘనంగా సన్మానించినట్లు తెలిపారు.సభలో విక్టరీ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డాక్టర్ విజయ్ కుమారి మాట్లాడుతూ; అవార్డు గ్రహీత అయిన కేఎల్.స్వామిదాస్ మాదిగ ,సోషల్ సర్వీస్ లో సామాజిక సేవలు అందించినందుకు అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో దాదాపుగా 30 సంవత్సరాలు , పైబడి అనేక సామాజిక ఉద్యమాలలో ఎన్నో సభలు సమావేశాలు నిర్వహించి హక్కుల సాధనకై ఉద్యమించిన నేతకు మా విక్టరీ ఫౌండేషన్ ద్వారా అతని శ్రమను గుర్తించి, కసాపురం గ్రామంలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన వ్యక్తి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ అని కొనియాడారు. సన్మానం అనంతరం ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ సామాజిక సేవలు గుర్తించి విక్టరీ ఫౌండేషన్ అంబేద్కర్ అవార్డును అందజేసినందుకు లేదా ప్రజా సంఘాల నాయకులు ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కూడా తెలిపారు.

# ఈనెల 17న మిడుతూరు దేవాలయాల మాన్యం వేలం పాటలు..

**మిడుతూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, రామేశ్వర స్వాముల దేవాలయాలకు చెందిన మాన్యం వేలంపాటలను ఈనెల 17వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రామంలో టామ్ టామ్ వేశారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి 117 ఎకరాలు, రామేశ్వర స్వామి దేవాలయానికి 51 ఎకరా ల మాన్యం ఉంది. ఏడాదికి ఒకసారి మాన్యం వేలం పాటలు ఎండోమెంట్ అధికారులు నిర్వహిస్తున్నారు.

# ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించండి

**: మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి**

**హోళగుంద ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించాలని మండల ప్రత్యేక అధికారి రమణారెడ్డి ఎంపీడీవో విజయలలిత లు అన్నారు ఈ సందర్భంగా మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామలీల తో కలిసి కడ్లేమాగి హెబ్బటం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వేసవి కాలన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు అందించాలని వారన్నారు గ్రామస్తులకు త్రాగునీరు ఎద్దడి తలెత్తకుండా చూడాలని వారు సూచించారు హెబ్బటం కడ్లేమాగి సమ్మర్ స్టోరేజ్ నుండి దాదాపుగా 15 గ్రామాలకు నీరు అందుతున్నాయా లేదా అని పంచాయతీ కార్యదర్శుల ద్వారా వివరాలు తెలుసుకొని ఆ నివేదికను తమకు పంపాలన్నారు ఈ గ్రామంలో ఉన్న నీరు సమస్యలు ఉంటే తమ దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారు తెలిపారు ముఖ్యంగా గ్రామస్తులు కూడా నీళ్లను పొదుపుగా వాడుకోవాలని వారు సూచించారు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులతో నీళ్ల సమస్యలపై చర్చించుకుంటూ ఉండాలని వారు పేర్కొన్నారు

# శ్రీ మేలుమనే సాయిబణ్ణ దాదా ఉరుసు ఉత్సవాలు

**హుళగుంద ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల ప్రజలకు ఆంధ్ర కర్ణాటక ప్రజల ప్రజలకు దైవంగా ఉన్న శ్రీ మేలు మనే శ్రీ సాయిబన్న గంధం మంగళవారం భక్తుల కోలహాలాల నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగానే సోమవారం అర్ధరాత్రి స్వామి వారి గంధము స్థానిక గరిడీ మనె నుండి గ్రామ పురవీధుల గుండా రాత్రంతా అశేష భక్తుల నడుమ సాగి మంగళవారం తెల్లవారుజామున స్వామివారి దర్గాకు చేరటంతో అక్కడ దర్గా ముజావర్లు మేలుమనే ఖాజణ్ణ, మరియు వారి వంశీకులు సాయిబన్న దాదాకు గంధం చర్చి ప్రత్యేక ఫాతిహాలతో ఉరుసు ఉత్సవాలను ఆరంభించారు. అనంతరం ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సాయి బన్న దాదాకు ప్రత్యేక పూజలు జరిపి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఉత్సవాలలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దిలీప్ కుమార్ పోలీసులతో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. బుధవారం జియారత్ వేడుకలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ముజావర్లు తెలిపారు.

# కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర దిశ కమిటీ సభ్యుడు



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబును రాష్ట్ర అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక 'దిశ' కమిటీ సభ్యుడు పేరపోగు చిన్న పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఇటీవల దిశ కమిటీ సభ్యులుగా నియమించిన పవన్‌ను కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

# హిందూ బంధువులారా..రండి తరలిరండి

**- భగవాన్ రాముడిని రథంపై భక్తి ప్రపత్తులతో దర్శించండి..తరించండి**



**కర్నూలు విద్య, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీరామాలయం శతాబ్ది బ్రహ్మోత్సవాలు నేడు బుధవారం సాయంత్రం ఐదుగంటలకు గడియారం ఆసుపత్రి నుండి మేడం వారి సత్రం వరకు జరిగే ఏకాంత రాముని దివ్య మంగళ రథోత్సవంలో పాల్గొనడానికి వేలాదిగా తరలిరండి. శ్రీరాముని సేవలో రథోత్సవంలో పాల్గొందాం...తరిద్దాం...హిందూ శక్తిని చాటుదాం.

# క్రీస్తు గీతాలాపనతో గిన్నిస్ వరల్డ్ రికార్డు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలోని పసుపుల గ్రామానికి చెందిన బొగ్గుల వంశీ మరియు బృందం సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. హైదరాబాద్‌లోని హలెల్ మ్యాజిక్ స్కూల్ నిర్వాహకుల చేతుల మీదుగా బొగ్గుల వంశీ మెడల్ అందుకున్నారు.

# మాదకద్రవ్యాలు వద్దు-చదువే ముద్దు

**-ప్రిన్సిపాల్ వేణుగోపాల్**



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలు వద్దు చదువే ముద్దు అని వాసవి బొమ్మిదాల ప్రభుత్వడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాల్ అన్నారు. మంగళవారం కోవెలకుంట్లలోని బొమ్మిదాల కళాశాలలో మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాయలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డా.కెన్నెడీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలైన వ్యక్తులను తిరిగి మామూలు మనుషులుగా మార్చడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండ జాగ్రత్త వహించాలని సూచించారు. ఫార్మసిస్టు మునిస్వామి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అనే రూపాల్లో లభ్యం కావడం వల్ల విద్యార్థులు తమ ఆహారం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హెచ్.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాలను వివరిస్తూ అనేక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐ.నాగేశ్వరరెడ్డి, ఎ.క్రిష్ణదాసు, బి.నరేంద్రనాథరెడ్డి, కెవి.రమణారెడ్డి, ఇ.సుభాష్‌రెడ్డి, ఎస్.సంటిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కోసం సమన్వయంతో అధికారులు పనిచేయాలి - ఎంఎల్ఏ

**పగిడ్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్త**

పగిడ్యాల మండల అభివృద్ధి కోసం సమన్వయంతో అధికారులు పనిచేయాలనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో ఎంపిపి మండ్ల రాజేశ్వరి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్యసమావేశం జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఎంఎల్ఏ మాట్లా డుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల అభివృద్ధిసేచే బాధ్యత స్థానిక ప్రజా ప్రతినిదుల అధికారులపై ఎంతైనావుంద న్నారు. వేసవిని దృష్టిలోవుంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర య్యలు తీసుకోవాలనీ, ఆయా గ్రామ పంచాయతీలలో నిదుల లేనిచో నిధులు కావల్సివస్తే నిధులు మంజూరు చేయిస్తామ న్నారు. పగిడ్యాల మండలానికి రుణపడివుంటాననీ, అసెంబ్లీకి వెళ్లేందుకు ఈ మండలమేకారణమనీ, అదుకే ప్రథమంగా అసెంబ్లీలో పగిడ్యాల, నందికొట్కూరు గురించి మాట్లాడాననీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా మంత్రి నారాలోకేష్ కృషిచేస్తున్నా రన్నారు. మండల కో-ఆప్షన్ సభ్యులు అస్లాంభాష పడమర ప్రాతకోట రెండవ అంగన్వాడీ కేంద్రంవద్ద వర్షాకాలంలో నీళ్లు అగడంవల్ల పిల్లలు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారనీ ఎంఎల్ఏ దృష్టికి తేవడం తో స్పందించి సమస్యను పరిష్కరిస్తామనీ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంఎల్ఏ తెలిపారు. గోడౌండ్లను నిర్మించారు అయితే వర్షకాలంలో అక్కడికి వెళ్లాలంటే చినుకుపడితే చిత్తడిగా మారుతున్నందున సిసిరోడ్డువేయించాలనీ కోఆప్షన్ సభ్యులు కోరారు. నెహ్రూనగర్లో జిఎల్ఎస్ఆర్ ట్యాంకులు లీకేజి కారణంగా నీరు వృదాగా అవుతుదనీ, మరమ్మత్తుపనులు చేపట్టాలనీ ఎంపిటిసి సభ్యులు చంద్రమోహన్ అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ జెఇ శివకుమార్ పరిష్కరి స్తామనీ సమాధానం ఇచ్చారు. పాఠశాలల ఆవరణంలో ఆకతాయిలు మద్యం త్రాగి మద్యం సీసాలు పడేసి వెళ్తున్నారనీ, పోలీసులు చర్యలు తీసుకోవాలనీ ఎంఈఓ సుభాన్ సభదృష్టికి తెచ్చారు. పోలీసులు సమర్థవంతంగా విదులు నిర్వహిస్తున్నారనీ, పాఠశాలలో సిసి కెమారాలు ఏర్పాటు చేయాలనీ ఆయా గ్రామాల సర్పంచ్లు చర్యలు తీసుకోవాలనీ, మహిళా పోలీసులు పాఠశాలలకు వెళ్లి సందర్శిస్తున్నారాలేదా అనీ ఎంపిడిఓ పర్యేవేక్షించాలనీ ఎంఎల్ఏ సూచించారు. సమస్యలు ఏమైనా వున్నాయా అనీ ఎంఎల్ఏ ప్రశ్నించగా బోరింగ్ మరమ్మత్తులు చేసేందుకు మెకానిక్ లేడనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ అన్నారు. గత ప్రభుత్వంలాగా కాకుండా ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా చెప్పిన పనులు చేస్తామనీ ఎంఎల్ఏ అన్నారు. సమస్యలు గత సర్వసభ్యసమావేశంలో సభసృష్టికివచ్చి నవీ ఇప్పుడు ఆదేసమస్యలు చెప్పుతు న్నారనీ, సక్రమంగా అధికారులు విదులు నిర్వహిస్తే ఎందుకు సమస్యలు పరిష్కారం కావనీ మండల అధ్యక్షురాలు మండ్ల రాజేశ్వరి అధికారులను ప్రశ్నించారు. సమావేశంలో హాజరైన ప్రతి ఒక్కరు కూడాను డల్లుగా కూర్చున్నారు ఎందుకని అన్నారు. తన వంతుగా సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తాననీ ఎంపిపి రాజేశ్వరి తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి కోరం లేనందున ప్రారంభము కాలేదు 11.30 అనంతరం ప్రారంభము కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వరమ్మ, ఎపిఎం కళావతి, ఎపిఓ మద్దలేటి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శేషమ్మ, ఎఓ జ్యోతికుమార్, పిఆర్ జెఇ జావీద్, కెసికెనాల్ జెఇ నగేష్, ట్రాన్స్కో ఎఈ క్రాంతి కుమార్, వెటర్నీఅసిస్టెంట్లు డాక్టర్ సుమన్, శృతికీర్తి, సర్పంచ్లు పిట్టల శేషమ్మ, సిరిగిరి సుజాత, కూరాకుల రాజేశ్వరి, పెరుమాళ్ళ శేషన్న, ఆంజనేయలు , ఎంపిటిసిలు చంద్రమోహన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. వక్ఫ్బోర్డచట్టానికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర ంలో ముస్లీం సోదరులతో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టడం దీనికి తోడు మండల సర్వసభ్య సమావేశానికి ఎంఎల్ఏ హాజరుకావడంతో ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరకుండా ముందుజాగ్రత్తగా నంకొట్కూరు రూరల్ సిఐ టి. సుబ్రమణ్యం, ముచ్చుమర్రి ఎస్ఐ శరత్కుమార్రెడ్డి పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టారు.



# 20న నాగాలూటిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..




**మిడుతూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** మండలంలోని నాగలూటి గ్రామంలో ఈనెల 20వ తేదీన శ్రీ వరసిద్ధి వినాయక సహిత శ్రీ వీరాంజనేయ సహిత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ధ్వజ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరగనున్నట్లు దేవాలయం నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈనెల 18వ తేదీన గణపతి పూజ, పున్నవాహచనము, రిత్విక వరుణము, కంకణా ధారణ, వృత్తిక సంగ్రహణము, గోపూజ, యాగశాల ప్రవేశము, వేద ఆశీర్వచనములు, స్థల పూజ, నవగ్రహ, వాస్తు, ప్రధాన మండప అవగాహన యంత్ర, విగ్రహ అభిషేకములు, అగ్ని ప్రతిష్టాపన, దీక్ష వాహము, తీర్థము, ప్రసాదం, వేద ఆశీర్వచనం, 19వ తేదీన యంత్ర విగ్రహ అభిషేకము, మగావహాము, గ్రామోత్సవము అంటే విగ్రహాలు గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం 20వ తేదీన ప్రాతః కాలం ప్రభాత పూజలు, హోమం, యంత్ర విగ్రహ అభిషేకములు, గర్భ పూజలు, గర్భవ్యాసము, యంత్ర విగ్రహ ప్రతిష్ట విగ్రహములకు జీవకల వికాసము, మహా పూర్ణాహుతి, తీర్థ ప్రసాదము వేద ఆశీర్వాచనము అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇక పుట్టింటికి కదిలి వచ్చే ఆడపడుచుల కోలాహాలం, బంధు మిత్రుల రాకపోకలతో సాంప్రదా యబద్ధంగా , భక్తిశ్రద్ధలతో ఎంతో అంగరంగ వైభవంగా ధ్వజ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరపనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.



# జిల్లా టాపర్ నిర్మలను ఘనంగా సన్మానించిన జాయింట్ కలెక్టర్ నవ్య




**ఆదోని ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలలో కర్నూలు జిల్లా టాపర్గా నిలిచిన పెద్ద హరివనం గ్రామానికి చెందిన ఎస్. నిర్మలను మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య , ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ , రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, పాల్గొని, నిర్మలకు శాలువ కప్పి, పులవేసి సత్కరించారు. కేజీబీవీ కళాశాల, ఆస్పరి మండలం లో బైపీసీ విభాగంలో చదువుతున్న నిర్మల, మొదటి సంవత్సరం 421 మార్కులు, రెండో సంవత్సరం 966/1000 మార్కులు సాధించి, జిల్లాలో బైపీసీ విభాగంలో అత్యుత్తమ స్థాయిలో ప్రదర్శన చూపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సమర్థంగా వినియోగించుకుని, నిర్మల వంటి విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలి, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా మాట్లాడుతూ ఐపీఎస్ కావడమే తన లక్ష్యమని వెల్లడించారు.

# శ్రీమఠంలో ఘనంగా శ్రీ సుశమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు

**- పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి అధికారులు - పీఠాధిపతికి ఘన సన్మానం**





**మంత్రాలయం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వపు పీఠాధిపతి అయిన శ్రీ సుశమీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ సుశమీంద్రతీర్థుల బృందావనానికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల సందర్భంగా టిటిడి ఏఈఓ మోహన్రాజు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించారు. పీఠాధిపతి వీటికి విశేష పూజలు చేసి బృందావనానికి సమర్పించారు. అనంతరం స్వామివారి బృందావనానికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు పీఠాధిపతిని ఘనంగా సన్మానించారు . ఈ వేడుకల్లో ఏపినుండే కాక కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ తదితర రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీ ర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలోఏఏఓ మాధ వశెట్టి, మేనేజర్లు వెంకటేష్జోషి, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు సభ్యులు తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి

**: తహశీల్దార్ శివ రాముడు**



**ఆదోని ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఆదోని రూరల్ మరియు అర్బన్ పరిధిలోని రేషన్ కార్డు సభ్యులు తప్పనిసరిగా ఈకేవైసీ ( ఈ కేవైసీ ) చేయించుకోవాలని ఆదోని తహశీల్దార్ శివ రాముడు గారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆదోని రూరల్, అర్బన్ కలిపి మొత్తం 26,774 మంది రేషన్ కార్డు సభ్యులు ఉన్నారని, వీరిలో కొంతమంది ఇప్పటికే ఈకేవైసీ పూర్తి చేసుకున్నప్పటికీ మిగిలిన లబ్ధిదారులు ఏప్రిల్ 30వ తేదీ లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకేవైసీ ప్రక్రియను వీఆర్వోలు, ఎఫ్.పి షాప్ డీలర్లు, ఎం.డి.యు ఆపరేటర్లు, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా పూర్తిచేయవచ్చని తెలియజేశారు. ఈకేవైసీ చేయని కార్డుదారులకు మే నెల నుండి రేషన్ పంపిణీ నిలిపివేయబడే అవకాశం ఉందని హెచ్చరించారు. కావున, రేషన్ లబ్ధిదారులు జాప్యం చేయకుండా వెంటనే సంబంధిత అధికారుల సాయంతో ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తహశీల్దార్ గారు విజ్ఞప్తి చేశారు.

# కోలుకోలేక వ్యక్తి మృతి



**బేతంచెర్ల, ఏప్రిల్15, ప్రభాతవార్త:** పట్టణంలోని దుర్గాపేటకు చెందిన కర్నూలు నాగార్జున(41) అనే వ్యక్తి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. వివరాల మేరకు కుటుంబ కలహాలతో ఈనెల 13వ తేదిన మృతుడు పెండరంగు తాగి అపస్మారక స్థితికి వెళ్లడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. కోలుకోలేక మృతి చెందినట్లు మృతుడి భార్య కర్నూలు లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# గజవాహనం పై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి



**బేతంచెర్ల, ఏప్రిల్15, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ చెన్నకేశవస్వామి తిరుణాల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా గజవాహనం పై చెన్నకేశవస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంకాలం పట్టణ ప్రముఖులు, ఆలయ నిర్వాహకులు వేదపండితుల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి గ్రామోత్సవం పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా జరిగింది. ఆయా కార్యక్రమాల్లో పట్టణ ప్రముఖులు సుజాత శర్మ, గౌరు ఉసేన్రెడ్డి, చంద్రమౌళీశ్వరరెడ్డి, నాగమోహన్, పుల్లారెడ్డి, మారుతి శర్మ, భజన కృష్ణయ్య, అర్చకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీల్లో నంద్యాల జిల్లాకు ప్రదజమస్థానం



**తర్తూరు(జూపాడుబంగ్లా), ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త**

తర్తూరు జాతర సందర్భంగా మంగళవారం అంతర్ రాష్ట్రస్థాయి సీనియర్ విభాగం (పెద్దబండ) ఎద్దులు బండలాగుడు పోటీల్లో నంద్యాల జిల్లా గుంప్రమాను దిన్నె గ్రామానిక చెందిన వృషబాలు ప్రదజమ స్థానంలో నిలిచాయి. ఈ పోటీలను యదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియ వెంకటేశ్వరరలయాదవ్, టిడిపి యువనాయకులు దొరబాబురెడ్డిలు ప్రారంబించారు. నంద్యాల జిల్లా సిరివెళ మండలం గుంప్రమాన్ దిన్నె గ్రామానికి చెందిన కుందూర్ రాంభూపాల్రెడ్డి వృషభాలు 2700 అడుగులు, నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన రైతు వీరం సుబ్రమణేశ్వరరెడ్డి వృషభాలు 2,640 అడుగులు, ఉశేనాపురం గ్రామానికి చెందిన రైతు మోతుకపాటి రామ సుబ్బారెడ్డి వృషభాలు 2,236 అడుగులు, గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన సయ్యద్ కలామ్ వృషభాలు 1528 అడుగులు, డోన్ మండలం సీసం గుంతల గ్రామానికి చెందిన ఆలమదన్ మోహన్రెడ్డి వ ృషబాలు 931 అడుగుల దూరం లాగి ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ, ఐదవ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ. 70వేలు, రూ. 50వేలు, రూ30వేలు. రూ. 20వేలు, 10 వేల నగదును శ్రీరంగనాథ స్వామి ఆలయ కమీటి చెర్మెన్ మందడి నారాయణ రెడ్డి, టిడిపి యువ నాయకులు దొరబాబురెడ్డి, గ్రామ నాయకుడు రమణారెడ్డి, కోట్ల నారాయణ రెడ్డిలు అందజేశారు. పోటీలు తిలకించేందుకు రైతులు అధికసంఖ్యలో తరలివచ్చారు. వ్యాఖ్యాతగా బుజూనూరు రామనాయుడు వ్యవహరించారు.

# నాటుసారా తయారు చేస్తే జైలుకు పంపుతాం

**- ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్**

**- 365 లీటర్ల బెల్లంఊట ధ్వంసం... 12 లీటర్ల నాటుసారాయి స్వాధీనం**

**ఆదోనిలీగల్, ఏప్రిల్15, ప్రభాతవార్త;**

నాటుసారా తయారు చేస్తే జైలుకు పంపుతామని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. ఆదోని పట్టణశివారులోని ఎల్లమ్మకొండలో నాటుసారా స్థావరంపై దాడులు చేసి 365 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ సోమవారం తెలిపారు. తమ సిబ్బందితో దాడులు చేయగా 12 లీట్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసారా తయారు చేసిన ఆదోనిలోని వాల్మీకినగర్కు చెందిన బోయ మురళి, ఎంఐజీ కాలనీకి చెందిన బెల్లం అమ్మిన వ్యాపారి ఓబులేష్లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నాటుసారా తయారీ, అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఈనెల 21వ తేదీన ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు..

**మిడుతూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

ఈనెల 21వ తేదీన ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సలీం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గతంలో ప్రకటించడం జరిగిందని అయితే ఈస్టర్ పర్వదినం ఉన్నందున ఆ పరీక్షను 21వ తేదీకి మార్చడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ప్రిన్సిపాల్ కోరారు వ్యవసాయ విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్ చోరీ..... మిడుతూరు ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మిడుతూరు పరిధిలోని నాగాలూటి గ్రామానికి వెళ్లే రహదారిలో పొలాలలోని వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విద్యుత్ కేబుల్ వైర్లు చోరీకి గురయ్యాయి. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పొలాల్లో ఏర్పాటు చేసుకున్న మోటార్లకు ఉన్న కేబుల్ వైర్లను కోసుకొని వెళ్లారు. 6 మంది రైతుల వైర్లు చోరీకి గురికాగా కేబుల్ వైర్ల విలువ దాదాపు 60 వేల దాకా ఉంటుందని తెలిసింది.

# మీడియా సమావేశం ఏర్పాటుచేసిన కటకంభరత్కుమార్

**– వైద్యుడు విజయబాబు ఆరోపణలకు ప్రత్యారోపణలు చేసిన భరత్కుమార్**

**నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



నంద్యాల పద్మావతినగర్ స్థల వివాదానికి సంబంధించి శ్రీనివాస సొసైటీ మాజీ చైర్మన్ కటకం భరత్కుమార్, ప్రైవేటు వైద్యులు విజయబాబులు ఆరోపణలు ప్రత్యారోపణలతో మీడియా ముందుకు వస్తున్నారు. వైద్యుడు విజయబాబు చేసిన ఆరోపణలకు కటకంభరత్ కుమార్ స్పందించారు. ఈమేరకు మంగళవారం నంద్యాలలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భరత్కుమార్ మాట్లాడుతూ తనపై ప్రైవేటు వైద్యులు విజయబాబు, అతని తండ్రి సుధాకర్బాబు మారణాయుధాలతో పలుమార్లు దాడి చేశారని ఆరోపించారు. తన వయసును గౌరవించకుండ డా. విజయబాబు దుర్భాషలాడారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. విజయబాబు తండ్రి సుధాకర్బాబుపై చీటింగ్ కేసులు ఉన్నాయని తెలిపారు. అన్యాయాలు అక్రమాలు చేసి తండ్రి కొడుకులు తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. 2021లో సొసైటీ మీద ఏ అక్రమాలు లేవని కోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఆయన పేరు ఎస్.సుధాకర్బాబు, కె.సుదాకర్బాబో, యు.సుధాకర్ బాబో తెలియజేయాలని ప్రశ్నించారు. తండ్రికొడుకులు తనను హత్యచేసేందుకు చూస్తున్నారని పోలీసులు రక్షణ కల్పించాలని కటకంభరత్ కోరుతున్నారు.

# రోళ్ళపాడు అభయారణ్యంలో..బట్టమేక పక్షి సంరక్షణ చేస్తాం

**: పది సంవత్సరాల పాటు గ్రీన్కో సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణం**


**: వన్యప్రానుల సంరక్షణ కోసం గ్రీన్కో సంస్థతో ఒప్పందం**

**: అటవీశాఖలో పర్యావరణం వన్యప్రానుల సంరక్షణ కోసం ప్రత్యేక చొరవ**



**ఆత్మకూరు,ఏప్రిల్15, ప్రభాతవార్త:**

ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని వెలుగోడు రేంజ్లోని రోళ్ళపాడు అభయారణ్యంలో బట్టమేక పక్షి సంరక్షణ కోసం 10 సంవత్సరాల పాటు గ్రీన్కో సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణం, వన్యప్రానుల సంరక్షణ చేసేందుకు అటవీశాఖ ఆద్వర్యంలో ఒప్పందం జరిగిందని ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ తెలిపారు. మంగళవారం పట్టణంలోని డిప్యూటి డైరెక్టర్ పరిపాలన విభాగంలో గ్రీన్కో సంస్థయాజమాన్యం శరత్ చంద్రరావు, ఎజిఎం గౌస్బాష, జిఎం సిద్ద సింహాచలం, డాక్టర్ రవికుమార్, సీనియర్ మేనేజర్ ఎస్.శివప్రసాద్, గని పిన్నాపురం గ్రీన్కో మేనేజర్లు జిఎంలు కలసి బొలోరో వాహనం పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి బట్టమేకపక్షి ఆవాసానికి నిలయంగా ఉన్న రోళ్ళపాడు అభయారణ్యంలో గ్రీన్కో యాజమాన్యం ఆధ్వర ్యంలో 10 సంవత్సరాల పాటు ఆ పక్షిని అభివృద్ధి చేసే దిశగా కొనసాగిస్తున్నామ న్నారు. ఇప్పటి వరకు ఆ ప్రాంతంలో వన్యప్రానుల దాహర్తినీ తీర్చేందుకు నీటి కుంటలు ఓ ప్రత్యేక టవరు, బట్టమేక పక్షి ఆవాసానికి కదిలిన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ఇప్పటి వరకు దాదాపుగా రూ. 2.3కోట్లు నిధులు ఖర్చు చేసిన్నట్లు వెల్లడించారు. దేశంలోనే బట్టమేక పక్షి అత్యధిక ప్రాధాన్యత ఉన్న ప్రదేశం మూడోవ స్థానంలో రోళ్ళపాడు అభయారణ్యం నిలచిందని గుర్తు చేశారు. అంతరించిపోయో బట్టమేక పక్షి సంరక్షణ కోసం కోట్లాది రూపాయాలు నిధులు ఖర్చు చేసి నల్లమల అటవీ ప్రాంతంలో ప్రత్యేకంగా ఉన్న వన్యప్రానులను సంరక్షణపై గ్రీన్కో సంస్థ యాజమాన్యం కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎఫ్ఆర్వో పట్టాబి, శ్రీశైలం ఎఫ్ఆర్వో సుబాష్రెడ్డి, గ్రీన్కో సంస్థ నిర్వహాకులు, అటవీశాఖ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.




# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

**- తహసీల్దార్ నజ్మాభాను**




**హాలహర్వి, ఏప్రిల్15, ప్రభాతవార్త;**

అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ నజ్మాభాను హెచ్చరించారు. మంగళవారం సా ్థఇక రెవెన్యూ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మండలంలోని జె.హొసల్లి, గూళ్యం, సిద్ధాపురం గ్రామాల సమీపంలో ఉండే వేదావతి నది నుంచి కొంతమంది అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు వేదావతి నదిలో లారిలను కాపలా పెట్టామన్నారు. ఎవరైనా తమ అనుమతి లేకుండా ఇసుకను అక్రమ రవాణణ చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుక రీచ్లు ఉన్న చోటే ఇసుకను తీసుకోవాలని తెలిపారు. హాలహర్వి మండలంలో ఎక్కడ ఇసుక రీచ్లు ఏర్పాటు చేయలేదన్నారు. నిబంధనలు అతిక్రమించి అక్రమ ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ మహేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.